






వినాయకం.. వినూత్నం.. విభిన్నం

జగిత్యాలటౌన్: పట్టణంలోని పలు చోట్ల విభిన్న రూపాల్లో వినాయకులు ఆకట్టుకుంటున్నాయి. మార్కండేయ ఆలయంలో విఘ్నేశ్వరుడు మణికంఠస్వామికి తిలకధారణ చేస్తున్నట్లు, మరో చోట శివుని రూపంలో చెట్టుపై కూర్చుని కుందేలుతో ఆడుకుంటున్నట్లు, ఉడిపి శ్రీకృష్ణుని రూపంలో గణపతి, 13వ శతాబ్దపు శ్రీకృష్ణ ఆలయాన్ని పోలిన మంటపం సెట్టింగ్, ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్- 3 రూపంలో కొలువుదీరిన గణపతి, మేఘాల్లో నక్షత్రాల నడుమ మెరిసిపోతున్న బాల గణపతి, బైపాస్ రోడ్డులోని గోల్డెన్ గణపతి భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ వినాయకులన్నీ మట్టితో తయారు చేసినవి కావడం విశేషం.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయికల్: రాయికల్ పట్టణంలో శనివారం పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అర్జున్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇందిరానగర్, వీరాపూర్‌రోడ్, క్లబ్‌రోడ్, బైపాస్‌రోడ్, మహేశ్వరిటాకీస్, గాంధీనగర్, సివిల్ హాస్పిటల్, రామాజీపేట రోడ్ ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

మరమ్మతు పూర్తి చేయండి



ఎత్తిపోతలను పరిశీలిస్తున్న నాయకులు

సారంగాపూర్: గోదావరి తీరం వెంబడి ఉన్న ఎత్తిపోతల పథకాల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు, రైతు ఐక్యవేదిక జిల్లా మాజీ అధ్యక్షుడు పన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మండలం రంగసాగర్ శివారుల్లోని గోదావరి తీరం వెంట పనిచేయని ఎత్తిపోతల పథకాలను రైతులతో కలిసి పరిశీలించారు. 2022లో వరదలతో గోదావరి ఉప్పొంగి ఎత్తిపోతల పథకాలు కొట్టుకుపోగా, వరుసగా మూడు పంటలను రైతులు సాగుచేసుకోలేదని పేర్కొన్నారు. పాలక పక్షం నేతలు కళ్లు తెరిచి రైతుల పరిస్థితిని తెలుసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు వేముల కరుణాకర్, మ్యాడ జనార్దన్, అప్పాల జలేందర్, దూట నరేందర్, శాఖపురం తిరుపతి, బోడ ప్రకాష్, కొండ మల్లేష్, ఉయ్యాల స్వామి, సుధాకర్, సిద్దార్థ్ రెడ్డి, రాకేశ్, వంశీ, రాజు తదితరులు ఉన్నారు.

రైతులకు కొత్త రుణాలు మంజూరు



రుణాలు పొందిన రైతులతో నాయకులు

మల్యాల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తరఫున పంట రుణాలు పొందిన రైతులకు పూర్తిస్థాయిలో రుణాలు మాఫీ కాగా, శుక్రవారం పలువురికి కొత్త రుణాలు మంజూరు చేశారు. 12 మందికి రూ.10,88,000 రుణాలు అందజేశారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పాక్స్ డైరెక్టర్లు బట్టు విజయానంద్, ఆకుల నగేశ్, సీఈఓ మిట్టపల్లి గోవర్దన్, సిబ్బంది బావు సురేశ్, రైతులు పాల్గొన్నారు.

విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న కౌన్సిలర్లు

జగిత్యాల: ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి విమర్శిస్తే ఊరుకోమని బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. శ్రావణికి చైర్మన్‌గా ఎవరు పెట్టిన భిక్షో తెలుసుకోవాలన్నారు. ‘నువ్వు చేసిన అవినీతి గురించి మర్చిపోయావా, చర్చకు వస్తే నిరూపిస్తాం’ అని అన్నారు. తల్లిపాలు తాగి తల్లిని అవమానించే రకమన్నారు. విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెట్‌పల్లిరూరల్: వారం రోజులుగా మెట్‌పల్లి డివిజన్‌లో యూరియా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. యూరిత కొరత తీర్చాలని మెట్‌పల్లి ఇన్‌చార్జ్ ఏడీఏ లావణ్యకు శుక్రవారం పలువురు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలతో అన్ని చోట్ల రైతులు పంటలు వేశారని, ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉండగా, సొసైటీలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద సరిపడా యూరియా దొరకడంలేదన్నారు. సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో కావాల్సినంత యూరియా అందుబాటులో ఉండగా, జగిత్యాల జిల్లాలో ఎందుకు లేదని ప్రశ్నించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్వరగా యూరియా తెప్పించి అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధనిరేకుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు గూడు కల్పించడమే ధ్యేయం

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



లబ్ధిదారుకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీచైర్‌పర్సన్ తదితరులు

రాయికల్: నిరుపేదలకు గూడు కల్పించడం కోసమే సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో గృహలక్ష్మి పథకం కింద 698 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్సీ రమణ, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రూ.3 లక్షల సబ్సిడీతో సీఎం కేసీఆర్ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలను గుర్తించి గృహలక్ష్మి పథకంతో లబ్ధి చేకూర్చారని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని గణనాథుల వద్ద ఎమ్మెల్యే పూజలు చేశారు.

రాయికల్ పట్టణాభివృద్ధికి కృషి

రాయికల్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని 1వ వార్డులో రూ.20 లక్షలతో సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ రమణ, జెడ్పీచైర్‌పర్సన్ వసంతతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మారంపల్లి రాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత

సారంగాపూర్: సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో భద్రత ఎక్కువగా ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రేచపల్లి కూడళ్లలో ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరాలు, మూడు హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి, ఎస్సై తిరుపతి, సర్పంచ్ ఎడమల జయ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



పెగడపల్లిలో నిరాహార దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు



మల్యాలలో మైకు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి/రాయికల్/మల్యాల/మెట్‌పల్లి/కొండగట్టు/కోరుట్ల: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించేవరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. జయప్రద, సరోజన, వినోద తదితరులు పాల్గొన్నారు. రాయికల్‌లో చేపట్టిన దీక్షలో మిట్టపల్లి పద్మ, రోజా, లావణ్య, రమాదేవి, రాధ, రమ, ఉమాదేవి, రాజేశ్వరి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం తరఫున మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి మైకు అందజేశారు. మెట్‌పల్లి పట్టణంలోని ఆర్టీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని మాజీ కౌన్సిలర్లు షాకీర్, శేఖర్, పలువురు సందర్శించి సంఘీభావం తెలిపారు. కొడిమ్యాలలో కాంగ్రెస్ నాయకులు చిలువేరి నారాయణగౌడ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కోరుట్లలో చేపట్టిన దీక్షలో ఏఐటీయూసీ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మా కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయండి

సారంగాపూర్: ‘సార్ మా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి’ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విన్నవించుకున్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీని తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరగా, తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్సీ వారికి మద్దతు ప్రకటించారు.

ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే మహిళా బిల్లు



క్షీరాభిషేకం చేస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు

కోరుట్ల: ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అన్నారు. మహిళా బిల్లును స్వాగతిస్తూ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, మహిళా కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మధుయాష్కీని విమర్శిస్తే ఊరుకోం

కోరుట్లరూరల్: టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్ గౌడ్ అన్నారు. గోనే ప్రకాశ్‌రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని హెచ్చరించారు.

అబ్కారీశాఖ సీఐ విచారణ

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలో అబ్కారీశాఖ మెట్‌పల్లి సీఐ రాధ శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన ఇద్దరు ఈత కల్లు తీయడానికి అనుమతి ఇవ్వాలని సీఐకి ఇటీవలే వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంలో గీతకార్మికులతో సీఐ సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రజకుల ఉపాధిని దెబ్బతీయడం తగదు

మెట్‌పల్లి: రజకుల ఉపాధిని రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం తగదని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ పేర్కొన్నారు. ముస్లిం దోబీఘాట్లు, లాండ్రీ దుకాణాలకు 250 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ సరఫరా చేయాలని నిర్ణయం సరికాదన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

మెట్‌పల్లిరూరల్: మండలంలోని జగ్గసాగర్‌లో ఆయిల్‌పామ్ సాగు విధానంపై శుక్రవారం మండల వ్యవసాయ అధికారి షాహిద్‌అలీ అవగాహన కల్పించారు. ఏఈవో భూమేశ్వర్, నాయకులు రాజేశ్, రాజారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాలక్రైం: దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మోటార్ సైకిల్ సైడ్‌బాక్స్‌లు, బండి కవర్లలో, స్కూటీ డిక్కీలలో విలువైన వస్తువులు పెట్టవద్దని సూచించారు.

ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఈవీఎం, వీవీ ప్యాట్లపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్,అధికారులు పాల్గొన్నారు.

దాడి సరికాదు

ధర్మపురి: జర్నలిస్టుపై దాడి సరికాదని, రైతు జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి అన్నాడు. బుగ్గారంలో ఈనెల 21న జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ బాధితుడిని పరామర్శించారు. చింతకుంట శంకర్, కంతి రమేశ్, తరుణ్ తదితరులున్నారు.

టీషర్టులు, మైక్‌సెట్ అందజేత

వెల్గటూర్: ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాలకు సానా రామకృష్ణారెడ్డి రూ.70 వేల విలువ చేసే టీషర్టులు, మైక్‌సెట్ అందజేశారు. రామకృష్ణారెడ్డిని ఎంఈవో భూమయ్య అభినందించారు.

ఆంగ్లంపై పట్టుకోసం వినూత్న కార్యక్రమం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం మంగేళ గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) విద్యార్థులు ఆంగ్లంపై పట్టు పెంచుకునేందుకు అధికారులు శుక్రవారం బెస్ట్ (బేసిక్ ఎడ్యుకేషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్) ప్రారంభించారు.

అందరూ పరిశుభ్రత పాటించాలి

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సర్పంచులు, వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు ఇంటింటా పర్యటిస్తూ సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

మల్లాపూర్: పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో జగదీశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుస్తాపూర్‌లో నిర్వహించిన స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.

ఆర్డీవో కార్యాలయం ముట్టడి

కోరుట్ల: మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



మంత్రితో పద్మశాలీ సంఘం నాయకులు

గొల్లపల్లి: మండలంలోని రంగదామునిపల్లి పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నడిమెట్ల మల్లేశం, ఉపాధ్యక్షుడు గుంటుకుల రమేశ్, ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాయమల్లు, సహాయ కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, కోశాధికారి ఎనగందుల కమలాకర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ కొస్న హన్మంతరెడ్డి, క్యాతం రవీందర్‌రెడ్డి, స్వామి, చింతకింది స్వామి, మాటేటి తిరుపతి, ఎ. తిరుపతి పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

గొల్లపల్లి: ఎమ్మార్పీఎస్ గొల్లపల్లి అధ్యక్షుడిగా చెవులమద్ది రమేశ్‌ను జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ, ఏబీసీడీ వర్గీకరణ, మాదిగ జాతి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం, కో కన్వీనర్ శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి దీకొండ మహేందర్ పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రభుత్వం ప్రాధాన్యత



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణులు

కొండగట్టు: కులవృత్తులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెప్యాల గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవనానికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సర్పంచుల ఫోరం కొడిమ్యాల మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, విండో చైర్మన్ మేనేని రాజనర్సింగ రావు, నాయకులు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గుంటి ఎల్లయ్య, కరుణాకర్‌రెడ్డి, అక్కపెల్లి రవీందర్, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండగట్టు దిగువ శ్రీఆభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. స్థానిక వ్యాపారస్తులు పులి అంజయ్యగౌడ్, మహేశ్‌గౌడ్, శివగౌడ్, కాసారపు శ్రీనివాస్‌గౌడ్, బోజనపెల్లి గణేష్, కిరణ్, అర్చకులు కుర్మాచలం శరత్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేత

మల్యాల: మండలంలోని నూకపల్లి న్యాక్ కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుట్టుమిషన్లు అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 120మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్‌దే విజయం



నాయకులు, కార్యకర్తలతో సంజయ్‌కుమార్

మల్లాపూర్: తెలంగాణను అన్నిరంగాల్లో పురోగతిలో నిలిపిన సీఎం కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్‌కే ప్రజలు రాబోయే ఎన్నికల్లో మళ్లీ పట్టం కడుతారని కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొర్రెపల్లిలో వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా పేద కుటుంబాలు తలెత్తుకునేలా డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కట్టిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని బీఆర్‌ఎస్ పార్టీపై, ప్రభుత్వంపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్‌ఎస్ 100కు పైగా సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు జోస్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొరు నాగేశ్, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, కదుర్క నర్సయ్య, సర్పంచ్ కొంపెల్లి సరోజన, నాయకులు ఏలేటి వెంకట్‌రెడ్డి, సిరిపురం రవీందర్ పాల్గొన్నారు.

అధికారంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు



గ్రామస్తులతో మాట్లాడుతున్న విజయ్

గొల్లపల్లి: ధర్మపురి నియోజకవర్గంలో అభివృద్ధి కానరావడం లేదని, మంత్రి ఈశ్వర్‌కు అధికారంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దట్నూర్ గ్రామంలో గడపగడపకు గజరాజ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఒక్కటి కూడా ఇవ్వలేని అసమర్థుడు మంత్రి అని విమర్శించారు. ఆశీర్వాద సభలకు పెట్టే డబ్బులు పేదల నివాస స్థలాలకు పెడితే బాగుండేదన్నారు. విద్య, వైద్యం కనీసం సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఆశీర్వాద సభలకు ఏడో సారి గెలిపించాలని తిరగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మండల అధ్యక్షుడు కండ్లపల్లి తిరుపతి, గ్రామ అధ్యక్షుడు మీసాల పోశెట్టి, ఉపాధ్యక్షుడు మీసాల హన్మండ్లు, మీసాల శేఖర్, కొల్లూరి స్వామి, అంజయ్య, అనిల్, రజిని, రాజేశం, నవీన్ పాల్గొన్నారు.

కుంకుమపూజ.. లక్ష పుష్పార్చన




రాయికల్‌లో కుంకుమపూజలో మహిళలు, కోరుట్లలో పుష్పార్చన చేస్తున్న పురోహితులు

పెగడపల్లి/రాయికల్/కథలాపూర్/జగిత్యాల టౌన్/వెల్గటూర్/కోరుట్ల/కోరుట్లరూరల్/కొండగట్టు: వినాయక నవ రాత్రోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం పెగడపల్లిలో గణేశ్ యువజన మిత్ర మండలి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిపారు. రాయికల్ పట్టణంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కుంకుమపూజలు చేపట్టగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి పాల్గొన్నారు. కథలాపూర్‌లో యంగ్‌స్టార్ యూత్ నెలకొల్పిన వినాయకుడి వద్ద శివపార్వతుల కళ్యాణం జరిపించారు. జగిత్యాల పట్టణం సత్యసాయిబాబా ఆలయంలో, వెల్గటూర్ మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు చేశారు. కోరుట్ల పట్టణంలో సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన చేపట్టారు. పైడిమడుగులో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. కొడిమ్యాలలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో కుంకుమపూజలు చేశారు.

సాఫీగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సీడీపీవో

సారంగాపూర్: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సాఫీగా సాగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో వాణిశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబట్ల అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెలో ఉన్నా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత, వీవోఏ నవీన తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమైన సమాజంతోనే దేశాభివృద్ధి

మల్లాపూర్: ఆరోగ్యకరమైన సమాజంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం అభినందనీయమని పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహిని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో చిన్న పిల్లల క్యాన్సర్ అవగాహన కరపత్రాలను కనుక సంజీవ్‌తో కలిసి ఆవిష్కరించారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

ధర్మపురి: గణపతి నిమజ్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ తెలిపారు. ధర్మపురి గోదావరిలో నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేశ్‌తో కలిసి పరిశీలించారు. నదీ తీరంలో హైమాస్ట్ లైట్లు, భారీ విగ్రహాల కోసం క్రేన్‌లు, ప్రమాదాలు జరుగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ రామన్న, కౌన్సిలర్ కార్తీక్, సిబ్బంది తదితరులున్నారు.

వైద్య శిబిరాలకు స్పందన

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ శ్యామల, ప్రముఖ వైద్యుడు కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. 108 మందికి కరీంనగర్ రేకుర్తి వైద్యులు కంటి పరీక్షలు చేయగా 32 మందికి ఆపరేషన్ అవసరం ఉండడంతో ప్రత్యేక బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పానకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో..

ధర్మపురి: ధర్మపురి పట్టణం 11వ వార్డులోని శ్రీలక్ష్మీనృసింహాస్వామి అపార్టుమెంటులో కౌన్సిలర్ పద్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యుడు తమ్మినేని హర్షిత్‌కుమార్ చౌదరి, జగిత్యాల ఏవీపీఆర్ ఆస్పత్రి నిర్వాహకుడు, దంత వైద్యుడు ఎడమల శైలేందర్‌రెడ్డి సహకారంతో శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది క్యాంపు కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, పీఆర్ఓ మహేశ్‌కుమార్, నాయకులు దినేష్, దేవేందర్, ఇందారపు రామకృష్ణ, పప్పుల శ్రీనివాస్, హరినాథ్ తదితరులున్నారు.